www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 144 | గురువారం | 10 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## వరద నీటి కాలువ పనులను పరిశీలించిన - మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్



3

# దేశంలో బీజేపీని ఓడిద్దాం

- బ్రిటిష్ వారి కంటే బీజేపీ నేతలు ప్రమాదకారులు
- తెలంగాణలో ఆ పార్టీని అడుగు పెట్టనివ్వం
- మోదీపై వ్యతిరేకంగా రాహుల్ ఆధ్వర్యంలో పోరాడదాం
- పటేల్‌తో తెలంగాణకు స్వాతంత్ర్యం.. సోనియాతో రాష్ట్రం
- ఏఐసీసీ విస్తృత సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్

తొలిఅడుగు, హైదరాబాద్ : బీజేపీ నేతలు.. బ్రిటిష్ వారికంటే ప్రమాదకారులని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆనాడు అందరూ ఒక్కటై బ్రిటిష్ వారిని దేశం నుంచి తరిమికొట్టినట్లుగానే.. ఇప్పుడు రాహుల్‌గాంధీ నాయకత్వంలో అందరం ఒక్కటై దేశవ్యాప్తంగా బీజేపీని ఓడగొడదామని పిలుపునిచ్చారు. మోదీ పరివారంపై పోరాటానికి అందరమూ సిద్ధంగా ఉందామన్నారు. బీజేపీని ఓడించే బాధ్యతను దేశ వ్యాప్తంగా ఉన్న గాంధేయవాదులు, కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. తాము తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అడుగు పెట్టనివ్వబోమని ప్రకటించారు. బుధవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ విస్తృత సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జన్మించిన ఈ గుజరాత్ గడ్డపై నుంచి చెబుతున్నా. తెలంగాణ గడ్డపై బీజేపీని



## ఇకపై ప్రపంచంలో మేడ్ ఇన్ ఇండియా



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ఆపిల్ ఐఫోన్ ఉత్పత్తిని భారత్‌కు తరలించడం దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక వరంగా మారే అవకాశం ఉంది. ఉద్యోగ సృష్టి, ఎగుమతి ఆదాయం, విదేశీ పెట్టుబడుల ఆకర్షణలో భారత్ కొత్త ఎత్తులకు చేరుకోవచ్చు. అయితే, ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలంటే, ప్రభుత్వం, పరిశ్రమలు కలిసి సవాళ్లను అధిగమించాలి. ఆపిల్ నిర్ణయం భారత్‌ను ఒక గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే

2

## వక్ఫ్ సవరణ చట్టం అమలుపై సీఎం మమత సంచలన ప్రకటన



తొలిఅడుగు, కోల్‌కతా : కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టం అమలుపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ప్రకటించారు. పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ చట్టం అమలు చేయబడదు అని మమత తేల్చిచెప్పారు. కోల్‌కతాలో జైన్ కమ్యూనిటీ నిర్వహించిన ఓ

2

## అదనపు బాధ్యతలు చేయలేమంటూ రాజీనామాలు



తొలిఅడుగు, బాసర : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బాసరలోని ట్రిపుల్ ఐటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. టీచింగ్ కాకుండా తాము అదనపు బాధ్యతలు చేయలేమంటూ రాజీనామాలను వీసీకి

2

## ప్రధాన నిందితుడి పాస్‌పోర్ట్ రద్దు



2

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్

## సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



తొలిఅడుగు, హైదరాబాద్ : ప్రత్యేక కార్యక్రమాలు, సమావేశాల కోసం ఇటీవల గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం అహ్మదాబాద్‌లోని సబర్మతీ ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మ గాంధీకి నివాళులర్పించారు. సబర్మతీ ఆశ్రమంలో సాగిన మహాత్మా గాంధీ జీవన విధానం, ఆశ్రమ విశిష్టతలను అక్కడి నిర్వహకులను సీఎం రేవంత్ రెడ్డికి

2

## రఫేల్ కొనుగోలుకు ఫ్రాన్స్‌తో మెగా డీల్..!



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం కోసం కేంద్రం మరో ముందడుగు వేసింది. రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి ఫ్రాన్స్ దేశంతో మెగా డీల్

2

# కొత్త రైల్వే లైన్‌కు గ్రీన్ సిగ్నల్..!

**ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర మంత్రివర్గం గుడ్‌న్యూస్ చెప్పింది. రేణిగుంట - కాట్పాడి డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర మంత్రివర్గం గుడ్‌న్యూస్ చెప్పింది. రేణిగుంట - కాట్పాడి డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకోసం రూ. 1,332 కోట్లు ఖర్చు చేస్తామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. డబ్లింగ్ పనులతో రాయలసీమ ప్రాంతానికి మొత్తం చాలా లబ్ధి చేకూరు తుందన్నారు కేంద్ర మంత్రి. దూరం తక్కువే అయినప్పటికి ఈ లైన్ చాలా కీలకమన్నారు అశ్విని వైష్ణవ్. ఏపీలోని చిత్తూరు, తిరుపతి జిల్లాలు, తమిళనాడులోని వెల్లూరు వరకు ఈ ప్రాజెక్ట్ కీలకమన్నారు. పర్యాటక రంగంతో పాటు పారిశ్రామికాభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ దోహదం చేస్తుందన్నారు. తిరుపతి -పాకాల- కాట్పాడి డబ్లింగ్ పనులతో 104 కిలోమీటర్ల మేర కొత్త లైన్ నిర్మాణం చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఆంధ్ర , తమిళనాడు రెండు రాష్ట్రాలకు ఈ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగమన్నారు అశ్విని వైష్ణవ్.




## పెంచిన పెట్రో, గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలి



తొలిఅడుగు, హైదరాబాద్ : పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన

2

## 14 నెలల ప్రేమ ఖండాలు దాటొచ్చిన అమెరికా అమ్మాయి



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ఇన్‌స్టా వేదికగా మొదలైన వారి పరిచయం..

2

## మరోసారి మంచువారి పంచాయితీ

**మోహన్ బాబు ఇంటి ముందు మంచు మనోజ్ అలర్ట్ అయిన పోలీసులు..**

తొలిఅడుగు, హైదరాబాద్ : మంచువారింట మరోసారి పంచాయితీ హీట్ పెరిగింది. తండ్రితో మాట్లాడలంటూ జల్‌పల్లిలో నివాసం మోహన్ బాబు ఇంటి దగ్గరకు మనోజ్ చేరుకోవడంతో అక్కడ టెన్షన్ వాతావరణం ఏర్పడింది. మంగళవారం చోటు చేసుకున్న పలు పరిణామాల దృష్ట్యా బుధవారం ఉదయం జల్ పల్లిలోని మోహన్ బాబు నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. మోహన్ బాబు ఇంట్లోకి మనోజ్ వెళ్లేందుకు ప్రయత్నించగా గేటు తెరవకపోవడంతో ఆయన బయటే

2



## వక్ఫ్ సవరణ చట్టం అమలుపై సీఎం మమత సంచలన ప్రకటన

మొదటిపేజీ తరువాయి కార్యక్రమంలో మమత పాల్గొని ప్రసంగించారు. వక్ఫ్ సవరణ చట్టంతో మైనార్టీలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని సీఎం మమత పేర్కొన్నారు. మైనార్టీ ప్రజలు, వారి ఆస్తులను తాను పరిరక్షిస్తానని ఆమె స్పష్టం చేశారు. విభజించి పాలించాలనుకుంటే బెంగాల్‌లో కుదరదు. తనపై విశ్వాసం ఉంచండి. మీరంతా కలిసికట్టుగా ఉంటామని బలమైన సందేశం ఇవ్వండి. రాజకీయ ఉద్యమం ప్రారంభించాలంటూ రెచ్చగొట్టే వాళ్లను పట్టించుకోవద్దని మమతా బెనర్జీ సూచించారు. వక్ఫ్ బిల్లుపై ముర్షీదాబాద్ జిల్లాలో హింస చెలరేగడాన్ని ప్రస్తావించిన మమతా బెనర్జీ.. బంగ్లాదేశ్‌లో పరిస్థితిని చూడండి. ఈ సమయంలో బిల్లు ఆమోదించి ఉండకూడదు. బెంగాల్‌లో 33 శాతం మైనారిటీలు ఉన్నారు. వారి విషయంలో నేను ఏం చేయాలి?" అని ప్రశ్నించారు. బెంగాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఇండియా అన్నీ కలిసి ఉండేవని చరిత్ర చెబుతోందని, ఆ తర్వాత విభజన చోటుచేసుకుందని, ఇక్కడ నివసించాలని ఎవరైతే అనుకున్నారో వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ప్రజలంతా ఐక్యంగా, బలంగా నిలబడితే ఏదైనా సాధ్యమేనని మమత స్పష్టం చేశారు.

## రఫేల్ కొనుగోలుకు ఫ్రాన్స్‌తో మెగా డీల్..!

మొదటిపేజీ తరువాయి కుదుర్చుకుంది. రూ.63 వేల కోట్ల విలువైన ఈ గవర్నమెంట్ టు గవర్నమెంట్ డీల్ పై రెండు ప్రభుత్వాలు త్వరలో సంతకాలు చేయనున్నాయి. ఒప్పందంలో భాగంగా భారత నావికాదళానికి ఫ్రాన్స్ నుంచి 22 సింగిల్ సీటర్, నాలుగు టు సీటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు అందుబాటులోకి రానున్నాయి. కేంద్ర ప్రభుత్వ వర్గాలు బుధవారం ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించాయి. అయితే ఈ ఒప్పందానికి సంబంధించి ప్రభుత్వం అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.

## పెంచిన పెట్రో, గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలి



సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్‌పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు.

## అదనపు బాధ్యతలు చేయలేమంటూ రాజీనామాలు

సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వ జీవో 21పై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ, ఆర్జీయూకేటీ బాసరలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు బుధవారం సంచలన నిర్ణయం తీసుకున్నారు. అదనపు బాధ్యతలను స్వీకరించలేమని తేల్చిచెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా టీచింగ్ తో పాటు పరిపాలనా బాధ్యతలు కూడా నిర్వర్తిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేశారు. అయినప్పటికీ, వారి సేవలకు గుర్తింపు లేకపోవడమే కాకుండా, క్రమబద్ధీకరణకు సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తాము న్యాయమైన డిమాండ్లను సంవత్సరాలుగా వినిపిస్తూనే ఉన్నాం. కానీ ఇప్పటివరకు ప్రభుత్వ స్పందన శూన్యం. ఈ పరిస్థితుల్లో అదనపు బాధ్యతలు నిర్వహించడం అన్యాయం. అందుకే ఈ రాజీనామా ఒక్కటే మాకు మిగిలిన మార్గం. అని అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు.

## సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి వివరించారు.అప్పట్లో మహాత్మ గాంధీ వాడిన చరఖాన్ని సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. అక్కడ కూర్చొన్ని చరఖాన్ని తిప్పి చూశారు. తర్వాత ఆశ్రమంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు.

## ఇకపై ప్రపంచంలో మేడ్ ఇన్ ఇండియా



మొదటిపేజీ తరువాయి

మొదటి అడుగు కావచ్చు. టెక్ దిగ్గజం ఆపిల్ కంపెనీ తన ఐఫోన్ ఉత్పత్తిని భారతదేశానికి మారుస్తూ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోంది. 2025 చివరి నాటికి ప్రతి నాలుగు ఐఫోన్‌లలో ఒకటి భారత్‌లో తయారవుతుందని అంచనా. ఈ నిర్ణయం వెనుక అమెరికా చైనా ఉత్పత్తులపై విధించిన 54% టారిఫ్‌లను నివారించే ప్రయత్నం ఉందని వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదించింది. ఈ మార్పు భారత ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోసే అవకాశం ఉన్నప్పటికీ, అనేక సవాళ్లు సైతం ముందున్నాయి.

టెక్ దిగ్గజం ఆపిల్ కంపెనీ తన ఐఫోన్ ఉత్పత్తిని భారతదేశానికి మారుస్తూ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోంది. 2025 చివరి నాటికి ప్రతి నాలుగు ఐఫోన్‌లలో ఒకటి భారత్‌లో తయారవుతుందని అంచనా. ఈ నిర్ణయం వెనుక అమెరికా చైనా ఉత్పత్తులపై విధించిన 54% టారిఫ్‌లను నివారించే ప్రయత్నం ఉందని వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదించింది. ఈ మార్పు భారత ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోసే అవకాశం ఉన్నప్పటికీ, అనేక సవాళ్లు సైతం ముందున్నాయి. ఆపిల్ కంపెనీ భారత్‌లో ఐఫోన్ ఉత్పత్తిని విస్తరించడం వల్ల 2025 ఆర్థిక సంవత్సరంలో 6 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇందులో 2 లక్షల ఉద్యోగాలు ఫాక్స్‌కాన్, పెగాట్రాన్ వంటి సరఫరాదారుల వద్ద నేరుగా లభిస్తాయి. అంతేకాకుండా, లాజిస్టిక్స్, కాంపోనెంట్ తయారీ, రిటైల్ రంగాల్లో మరో కొన్ని లక్షల పరోక్ష ఉద్యోగాల సృష్టి జరుగుతుంది. ఇది భారత్‌లో నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆపిల్ కంపెనీ భారత్‌లో ఐఫోన్ ఉత్పత్తిని విస్తరించడం వల్ల 2025 ఆర్థిక సంవత్సరంలో 6 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇందులో 2 లక్షల ఉద్యోగాలు ఫాక్స్‌కాన్, పెగాట్రాన్ వంటి సరఫరాదారుల వద్ద నేరుగా లభిస్తాయి. అంతేకాకుండా, లాజిస్టిక్స్, కాంపోనెంట్ తయారీ, రిటైల్ రంగాల్లో మరో కొన్ని లక్షల పరోక్ష ఉద్యోగాల సృష్టి జరుగుతుంది. ఇది భారత్‌లో నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## మరోసారి మంచువారి పంచాయితీ

మొదటిపేజీ తరువాయి బైఠాయించారు. ఈ క్రమంలోనే పోలీసులు అప్రమత్తమయ్యారు.. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితిలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మోహన్‌బాబు ఇంటికి 2 కిలో మీటర్ల నుంచి ఆంక్షలు విధించారు. తన కూతురు పుట్టినరోజు వేడుకల కోసం మనోజ్ జయపుర వెళ్లడాన్ని అవకాశంగా తీసుకుని ఆయన సోదరుడు విష్ణు తన ఇంట్లోని కారు తీసుకెళ్లారని పోలీసులను ఆశ్రయించాడు మనోజ్. తన సోదరుడు విష్ణు 150 మందితో జల్ పల్లిలోని ఇంట్లోకి ప్రవేశించి వస్తువులు, సామాగ్రి ధ్వంసం చేశారని.. తమ కార్లను టోయింగ్ వాహనంతో ఎత్తుకెళ్లి రోడ్డు మీద వదిలేశారని.. తన కారును దొంగించి విష్ణు ఇంట్లో పార్క్ చేశారని.. జల్ పల్లిలోని తన భద్రతా సిబ్బందిపై దాడి చేశారని అన్నారు. కారు చోరీపై నార్సింగి పోలీసులకు సమాచారం ఇవ్వగా అది విష్ణు ఇంట్లో ఉన్నట్లు గుర్తించారు. రికవీరికి వెళ్లినప్పుడు దానిని మాదాపూర్ పంపించినట్లు మనోజ్ మీడియాతో వెల్లడించారు.

## 14 నెలల ప్రేమ ఖండాలు దాటొచ్చిన అమెరికా అమ్మాయి

మొదటిపేజీ తరువాయి పరిణయం దాకా తీసుకువచ్చింది. అదేదో వారిది ఒకే ప్రాంతం కూడా కాదు. ఆమెది అమెరికా అయితే.. అతనిది ఆంధ్రప్రదేశ్. అతని గుండెల్లో స్థానం సంపాదించుకున్న ఆ అమెరికా అమ్మాయి.. తన ప్రియుడిని ప్రత్యక్షంగా కలవాలనే ఉద్దేశంతో గాలిలో విహరిస్తూ వేల మైళ్లు ప్రయాణించి ఆంధ్రప్రదేశ్‌లో వాలిపోయింది. ఇక ఆంధ్రా కుర్రాడు, అమెరికా అమ్మాయి కలిసి తమకు నచ్చిన ప్రాంతాల్లో పర్యటిస్తూ.. మరింత గాఢంగా ప్రేమించుకున్నారు. త్వరలోనే తన ప్రియుడిని తీసుకొని అమెరికా వెళ్లనుంది ప్రియురాలు. అమెరికాకు చెందిన జాక్లిన్ పొరెరోకు ఏపీలోని ఓ కుగ్రామానికి చెందిన చందన్ పరిచయం అయ్యాడు. వీరిద్దరి మధ్య ప్రేమకథా హాయ్‌తో ఆరంభమైంది. ఆ తర్వాత ఒకరికొకరు తమ భావాలను పంచుకున్నారు. అలా 14 నెలల పాటు ప్రేమలో మునిగి తేలారు. ఇప్పుడు ఇద్దరు ఏకం కావాలనుకుంటున్నారు. తమ జీవితాల్లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించాలనుకుంటున్నారు. అయితే చందన్‌కు తానే మొదట మేసేజ్ చేశానని జాక్లిన్ చెప్పుకొచ్చారు. చందన్‌లో ఒక ఉద్వేగమైన క్రైస్తవుడిని చూశాను. ఆ తర్వాత అతన్ని ప్రేమించాలనుకున్నాను. ఇక 8 నెలల ఆన్‌లైన్ డేటింగ్ తర్వాత.. చందన్‌ను పెళ్లి చేసుకుంటానని ఇంట్లో అమ్మకు చెప్పాను. ఆమె కూడా తమ ప్రేమ పెళ్లికి అంగీకరించడంతో.. లైఫ్ పార్ట్‌నర్ చందన్‌ను కలిసేందుకు ఇండియాకు వచ్చానని జాక్లిన్ తెలిపారు. ఇక చందన్ కంటే ఆమె 9 సంవత్సరాలు పెద్దది. అయినా కూడా ప్రేమ వారిని మరింత దగ్గరకు చేర్చింది. ఇక చందన్ వీసా కోసం దరఖాస్తు చేశారు. త్వరలోనే అమెరికాలో అడుగుపెట్టి కొత్త జీవితానికి నాంది పలుకబోతున్నారు జాక్లిన్ అండ్ చందన్.

## ప్రధాన నిందితుడి పాస్‌పోర్ట్ రద్దు

మొదటిపేజీ తరువాయి ప్రభాకర్‌రావు పాస్‌పోర్ట్ రద్దు అయ్యింది. ఈ మేరకు హైదరాబాద్ పోలీసులకు పాస్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా సమాచారం అందించింది. ప్రభాకర్‌రావుపై రెడ్ కార్నర్ నోటీస్ జారీతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో స్థిరపడేందుకు గ్రీన్‌కార్డు కోసం ప్రభాకర్‌రావు దరఖాస్తు చేసుకున్నారు. గతంలోనే పాస్ పోర్ట్‌ను జప్తు చేస్తున్నట్లు ప్రకటించడంతో గ్రీన్‌కార్డ్ లభించలేదని తెలిసింది. మరోవైపు అమెరికా కాన్సులేట్, కేంద్రం సహకారంతో ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పోలీసులు సుదీర్ఘంగా విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసులో శ్రవణ్‌రావును కీలక సూత్రధారిగా భావించిన పోలీసులు.. ఇప్పటికే మూడు సార్లు ఆయనను విచారించారు. అలాగే ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. ఆయనను హైదరాబాద్‌కు రప్పించేందుకు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ ఆయన మాత్రం ఇక్కడకు రాలేదు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు పాస్ట్‌పోర్టును రద్దు చేస్తున్నట్లు పాస్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా.. హైదరాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చింది. హైదరాబాద్ నుంచి అమెరికాకు వెళ్లిన ప్రభాకర్ రావు.. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయినప్పటి నుంచి అక్కడే తలదాచుకున్నారు. గతంలో చాలా సార్లు నోటీసులు ఇప్పించినప్పటికీ ప్రభాకర్ రావు ఇండియాకు రాలేదు.. విచారణకు సహకరించలేదు.

దీంతో తెలంగాణ సీఐడీ నుంచి సీబీఐకి లేఖ రాసి.. సీబీఐ ద్వారా ఇంటర్‌పోల్‌కు సమాచారం అందించిన తర్వాత ప్రభాకర్ రావుకు రెడ్‌కార్నర్ నోటీసును జారీ చేశారు. రెడ్ కార్నర్ నోటీసు జారీ తర్వాత ప్రభాకర్‌రావు పాస్‌పోర్టును జప్తు చేస్తున్నట్లు ఇప్పటికే పాస్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియ ప్రకటించింది. దీంతో పాస్‌పార్ట్‌ను ప్రభాకర్ రావు సమర్పించాల్సి ఉంటుంది. కానీ హాండోవర్ చేయకుండా పాస్‌పోర్టును తన వద్దే పెట్టుకోవడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభాకర్ రావు పాస్‌పోర్టును రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో పాటు అక్కడున్న అమెరికా కాన్సులేట్ సహాయంతో ప్రభాకర్‌రావును హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టారు.

## దేశంలో బీజేపీని ఓడిద్దాం

మొదటిపేజీ తరువాయి అడుగు పెట్టనివ్వం. వారిని అడ్డుకుంటాం. అందుకు మేం ఇక్కడి నుంచి ఆశను, ఆదేశాన్ని తీసుకొని వెళుతున్నాం. బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, గాంధీ వారసులు ఇక్కడి నుంచి తీసుకెళ్లాలి. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా.. తెలంగాణకు రాలేదు. జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ మాకు నిజాం పాలన నుంచి స్వాతంత్ర్యాన్ని ప్రసాదించారన్నారు. గుజరాత్ ప్రజలకు పటేల్‌తో వారసత్వ బంధం ఉండొచ్చు. కానీ, తెలంగాణ ప్రజలకు ఆయనతో హృదయ బంధం ఉంది. తెలంగాణ ప్రజలకు పటేల్ స్వాతంత్ర్యం ప్రసాదిస్తే.. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్నే ఇచ్చారు" అని రేవంత్ అన్నారు. సోనియాగాంధీని 'తెలంగాణ మాత' అని సంబోధించారు.

దేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీజీ 30 ఏళ్లపాటు అనేక పోరాటాలు నిర్వహించినా.. వారు ఏనాడూ ఆయనపై లాఠీ ప్రయోగం చేయలేదని రేవంత్‌రెడ్డి తెలిపారు. కానీ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఆరు నెలలు తిరగకుండానే గాడ్సే, అతని వారసులు గాంధీజీపై తూటాను ప్రయోగించి హత్య చేశారన్నారు. నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలో విభజన రాజకీయాలు ఎక్కువయ్యాయన్నారు. రాహుల్‌గాంధీ నేతృత్వంలో గాంధీ ఆలోచనా విధానానికి అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంటే.. మోదీ మాత్రం గాడ్సే ఆలోచనా విధానాన్ని దేశంలో వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

# ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది

– దోని అప్పారావు





తొలిఅడుగు, శృంగవరపుకోట: రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. అయితే ఇటీవలి కాలంలో పలు ఘటనలు పోలీసు వ్యవస్థలో శాసనబద్ధమైన ఆచరణలు సరిగ్గా పాటించబడటం లేదన్న ఆందోళనకు కారణమవుతున్నాయి ఈ నేపథ్యంలో, వేపాడ మండలం గుడివాడ గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై గత నెల స్థానిక వల్లంపూడి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఓ మహిళ ఎస్సై (బొడ్డు దేవి) హద్దులు మించి వ్యవహరించిన ఘటనను బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ధోని అప్పారావు తీవ్రంగా ఖండించారు. సదరు ఎస్సై, తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ఆ వ్యక్తిని శారీరకంగా దాడి చేసి గాయపరిచడమే కాకుండా, దుర్భాషలాడడం నిబంధనలకు వ్యతిరేకంగా గుడివాడ గ్రామస్థుల పై తప్పుడు కేసులు బనాయించడం సరికాదన్నారు. మానవ హక్కులకు రాజ్యాంగ విలువలకు విరుద్ధం అని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గాలి చైతన్యకుమార్ మాట్లాడుతూ ... పోలీసుల దాడిలో బాధితునికి రక్తస్రావం కూడా జరగడం, స్థానికంగా భయాందోళనలు పెరగడం వంటి పరిణామాలు ఇది ఒక పౌరునిపై కాదు, వ్యవస్థ నమ్మకంపై దాడిగా పరిగణించాలన్నారు. ఈ ఘటనపై జిల్లా స్థాయి అధికారుల ద్వారా సమగ్ర విచారణ జరిపి బాధ్యురాలైన మహిళ ఎస్సైపై తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ బాధితునికి తగిన న్యాయ సహాయం, వైద్యం పరిహారం అందించాలన్నారు. బాధితులపై తప్పుడు కేసులను ఎత్తివేస్తూ

స్థానిక పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరగేలా పారదర్శకత, జవాబుదారీ విధానాలు ఏర్పరచాలన్నారు. ప్రజలపై పోలీసుల దాడులకు గట్టిగా వ్యతిరేకించడమే మన ప్రజాస్వామ్య ధర్మం అన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. న్యాయం జరగే వరకు ఈ అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మేము వెనుకాడబోము అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బోను రమణ,దేవారికి కిరణ్, డప్పు రాజు, నాగరాజు తదితర వివిధ ప్రజా సంఘ నాయకులు ప్రజలు మద్దతుదారులు పెద్ద ఎత్తున శాంతియుతంగా ర్యాలీ చేపట్టి నల్ల జెండాలతో నిరసన తెలియజేశారు.

# ఒకపక్క ఉక్కపోత, మరో పక్క కరెంటు కోత

- పినపాక మండల పరిధిలో చినుకు పడితే కరెంట్ బంద్.
- ముందు జాగ్రత్తలు తీసుకోని విద్యుత్ అధికారులు.
- ప్రజలకు దోమలతో ప్రత్యేక వ్యాధులు.
- ఏడూళ్ళ బయ్యారం విద్యుత్ ఉపకేంద్రం పరిస్థితి.









తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 09: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల పరిధిలో సాయంత్రం 5 గంటలు అయితే విద్యుత్ కష్టాలతో పినపాక మండల వ్యాప్తంగా ప్రజలు జంకుతున్నారు. చిన్న గాలిదుమారం వస్తే సరే కరెంట్ కష్టాలు ప్రజలను వెంటాడుతున్నాయి. 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం ఏడూళ్ళ బయ్యారం కేంద్రంగా ఉన్నప్పటికీ ప్రజల కరెంటు కష్టాలు తీర్చడంలో విఫలమవుతుంది. సంబంధిత అధికారులు ప్రత్యేక ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో చినుకు పడితే పినపాక మండల పరిధిలోని ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. ప్రజలు కరెంటు బిల్లు కట్టకపోతే ముక్కు పిండి వసూలు చేసే అధికారులు ప్రజల కరెంటు కష్టాలను తీర్చడంలో విఫలమవుతున్నారని వాదన వినబడుతుంది. పినపాక ఏజెన్సీ ప్రాంతం కావడంతో దోమలు విపరీతంగా ప్రభలుతున్నాయి. చిన్న గాలి వస్తే సరే 8 నుండి 9 గంటలు విద్యుత్ నిలుపుదల చేయడంతో ఒకవైపు ఉక్కపోత మరోవైపు దోమలతో చిన్నపిల్లలను వేసుకొని ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. కరెంటు సమస్యపై అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని, ఇకనైనా విద్యుత్ సమస్యలను పరిష్కరించగలరని పినపాక మండల వ్యాప్తంగా ప్రజలు కోరుతున్నారు.

# వరద నీటి కాలువ పనులను పరిశీలించిన - మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్





తొలిఅడుగు, మియాపూర్: మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి వరద నీటి కాల్వ నిర్మాణ పనులను, పరిసర ప్రాంతా కాలనీల వారి విజ్ఞప్తి మేరకు మార్పు చేర్పుల కోసం ఎస్ఎన్డీపీ అధికారులు, కాలనీ వాసులతో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... గురునాథం చెరువు నుండి పటేల్ చెరువు వరకు నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి వరద నీటి కాల్వ నిర్మాణ పనులను, పరిసర ప్రాంత కాలనీల వారి విజ్ఞప్తి మేరకు మార్పు చేర్పుల కోసం ఎస్ఎన్డీపీ అధికారులు, కాలనీ వాసులతో కలసి పరిశీలించి, సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని వీడియ కాలనీ ఎఫ్సిఐ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకే వరద నీటి కాలువ నిర్మాణ పనులలో కొన్ని మార్పు చేర్పులను చేసే విధంగా సంబంధిత అధికారులు కాలనీవాసులతో కలసి చర్చించడం జరిగిందన్నారు. ఈ సమస్యను పీఏసీ ఛైర్మెన్ ఆరెకపూడి గాంధీ దృష్టి కి తీసుకువెళ్లి సమస్యపై చర్చించి త్వరలోనే పనులను పున ప్రారంభించి పూర్తిచేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉమాకిషన్, మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుప్రజ, కప్పెర రమేష్, కాలనీ వాసులు రవీందర్ రెడ్డి, జగన్, ఎం వి రావు, సాల్మన్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఫంక్షన్ హాల్ కి భూమి పూజ



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 09 : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండవ వార్డు క్యాసారంలో రిమ్మనగూడ రింగ్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న %ఖవీ=% కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో.

కొన్యలదినేష్ రెడ్డి , వంటేరు వెంకటరెడ్డి, వంటేరు మైపాల్ రెడ్డి గారు %మీాజ% యాదవ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గారు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి గారు, తాజా మాజీ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గారు నాయకులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం

**– పేదింటి బిడ్డలకు పెద్దదిక్కై మెరుగైన పాలనకు శ్రీకారంచుట్టిన ప్రజాప్రభుత్వం**



తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 09: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని ఆనందపురం గ్రామ పంచాయతీనందు తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఆయా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య నేతృత్వంలో అశ్వాపురం మండల అధికారులు, పార్టీ నాయకుల సమన్వయంతో ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో సంబధిత అధికారులు, మండల పార్టీ సీనియర్ నాయకులు, %ాజ.ా.దీజ% మైనారిటీ సంఘాల ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, %చీూఖ×% ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలి..

**– విద్యార్థి జేఏసీ కన్వీనర్ పిట్టల సురేష్**





తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 09 : టీజీవిపి మరియు విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఒకప్పుడు జనగామ విద్యా హబ్ ఉండేదని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని గతంలో 15 జూనియర్ కళాశాలలు 10 డిగ్రీ కళాశాలలు ఉండేవని ప్రస్తుతం ఒకేషనల్ కాకుండా 1 కె జూనియర్ కళాశాల 6 డిగ్రీ కళాశాలలకే పరిమితం అయిందని ప్రస్తుత అకాడమిక్ ఇయర్ ముగిసిన తర్వాత ఉన్న డిగ్రీ కళాశాలలో సగం క్లోజ్ అయ్యే పరిస్థితి ఉందని దీనికి పూర్తి కారణం స్కాలర్షిప్ మరియు రియాబర్స్మెంట్ రాకపోవడమేనని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్లను విడుదల చేయాలని లేనియెడల ఆందోళన రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు టీ జీ వి పి జిల్లా ప్రధాన కార్యదర్శిగా తుంగ కౌశిక్ పట్టణ అధ్యక్షులు వెంపటి అజయ్ ఈశ్వర్ సాయి అర్జున్ స్వప్న కవిత విమల కమల సుమలత హర్షిని హర్షిత తదితరులు పాల్గొన్నారు.

# హైమన్ డార్ఫ్- విద్యా నేస్తం ఆధ్వర్యం లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి

**– ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడవుతాడు.**

**– ముఖ్యఅతిథిగా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య.**




తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 09: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విప్పల సింగారం గ్రామంలో హైమన్ డార్ఫ్- విద్యా నేస్తం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించి విప్పల సింగారం గ్రామపంచాయతీ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పోటీ పరీక్షలు నిర్వహించి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ పేదల పాలిట ఆశాజ్యోతి, అభాగ్యుల పాలిట భవిష్యత్తు కాంతి, అసమానతలనే చీకటిని చీల్చి, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగుల వేకువ తెచ్చేందుకు వచ్చిన వేగుచుక్క, కుల మత వర్గ వైషమ్యాలు లేని జాతి కోసం అహర్నిశలు శ్రమించిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ప్రపంచ రాజ్యాంగ చరిత్రలన్నిటిని అవలోకించి భారతదేశానికి అత్యుత్తమంగా రాజ్యాంగ చరిత్రను రచించిన ప్రపంచం గర్వించదగిన మహా మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, ఆయన జీవిత చరిత్రను కొనియాడారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సోడే రవికుమార్ దొర,జోగ సురేంద్ర ప్రసాద్,కొమరం కోటేశ్వరరావు, రాజేశ్వరి,నవీన్ కుమార్,పద్మ, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌డీఎఫ్‌సీ ఖాతాదారులకు అలర్ట్.. 12న బ్యాంకు సేవలలో అంతరాయం!




తొలిఅడుగు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఖాతాదారులకు అలర్ట్! 12వ తేదీన బ్యాంకు సేవలలో కొంత అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. అందుకే వినియోగదారులు ముందుస్తుగా గమనించడం చాలా ముఖ్యం. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తన ప్లాట్‌ఫారమ్‌ల నిర్వహణలో భాగంగా, కొన్ని బ్యాంకింగ్ సేవల్లో అంతరాయం ఏర్పడవచ్చు. ఏప్రిల్ 2వ తేదీన ఉదయం 2.30 గంటల నుంచి ఉదయం 6.30 గంటల వరకు (4 గంటలు) పలు సేవల్లో అంతరాయం ఏర్పడనుందని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు తెలిపింది. ఈ బ్యాంకు సిస్టమ్ నిర్వహణలో భాగంగా ఏర్పడే అంతరాయాల్లో చాట్‌బ్యాంకింగ్, ఎస్ఎంఎస్ బ్యాంకింగ్, ఫోన్‌బ్యాంకింగ్ ఐవీఆర్ సేవల్లో అంతరాయం ఉండవచ్చు. బ్యాంక్ తన కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌ను కొత్త ప్లాట్‌ఫామ్‌కు అప్‌గ్రేడ్ చేస్తోంది. దాని 93 మిలియన్ల వినియోగదారులకు కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడం క్ష్యంగా పెట్టుకుంది. దీంతో బ్యాంకు వినియోగదారులను మెయిల్స్, సందేశాన్ని కూడా పంపినట్లు తెలిపింది. సిస్టమ్ అప్‌గ్రేడ్ చేస్తున్నందున బ్యాంకు అకౌంట్‌కు సంబంధించి యూపీఐ సేవలతో పాటు ఇతర సేవలు అందుబాటులో ఉండవని తెలిపింది.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

**– సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య**

**– అంబేద్కర్ చౌరస్తాలో సిలిండర్ తో నిరసన**




తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 09 : పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ తగ్గించాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పెంచిన పెట్రోల్ గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గ్యాస్ సిలిండర్, ప్లే కార్డులతో నిరసన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ పై 50 పెట్రోల్ డీజిల్ పై రెండు రూపాయలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై భారం వేయడం దారుణమని విమర్శించారు. గ్యాస్ ధరల పెంపు వల్ల దేశవ్యాప్తంగా 7000 కోట్ల రూపాయల భారం, పెట్రోల్ డీజిల్ ధరల పెంపు వల్ల 35 వేల కోట్ల రూపాయల భారం పడుతుందని అన్నారు.ఉజ్వల గ్యాస్ పథకం లబ్ధిదారులకు సాధారణ వినియోగదారులతో పాటు మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పై పెద్ద భారం పడుతుందని అన్నారు అంతర్జాతీయంగా మార్కెట్ క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినందున వినియోగదారులకు వంట గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించి ఆ ఫలితాలను అందించాలని తెలిపారు కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని దీని కొరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలని కోరారు నిత్యావసర సరుకుల ధరల పై నియంత్రణ తెస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అన్ని రకాల సరుకుల ధరలను వస్తువుల ధరలను విపరితంగా పెంచిందని విమర్శించారు అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్యాస్ ధరలను 130.57 శాతం పెంచడంతో పాటు సబ్సిడీ కూడా తగ్గించుకుంటు వచ్చిందని తెలిపారు కార్పొరేట్ల కంపెనీలకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ వినియోగదారులపై కోట్ల రూపాయల భారం వేస్తుందని విమర్శించారు పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసహరించుకోవాలి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం గజ్వేల్ మండల కార్యదర్శి సందీటి రంగారెడ్డి సిపిఎం నాయకులు బండ్ల స్వామి మొగోల్ల రాజు భాషయ్య మరాఠీ ఐలయ్య రాజులు నర్సింలు రమేష్, బిక్షపతి,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


# సంపాదకీయం

ప్రతిభాశాలి యజ్ఞేశ్వర చింతామణి

చిర్రావూరి యజ్ఞేశ్వర చింతామణి. ఈ పేరు చాలా మందికి తెలియనిది. నేటి జర్నలిస్టులు గాని, రాజకీయ నాయకులు గానీ చింతామణి గురించి ఎక్కువగా విని ఉండక పోవచ్చు. ఆయన ఒక తెలుగువాడిగా పుట్టడం తెలుగు వారందరికీ గర్వ కారణం. చదువులో రాణించలేక పోయినా, ఆంగ్ల భాషలలో విశ్వవిద్యాలయ పట్టాలేకున్నా, పుట్టిన గడ్డను వదిలి, నిండా 18 ఏళ్లు నిండకుండానే, ఒక ఆంగ్లపత్రికకు సంపాదకుడుగా కాగలిగి, దాదాపు మూడు దశాబ్దాల కాలం అదీ ఇంగ్లీషు వారి పరిపాలనా సమయంలో ముఖ్య సంపాదకత్వ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించిన అసమాన ప్రతిభాశాలి చింతామణి. చిర్రావూరు యజ్ఞేశ్వర చింతామణి 1880–1941) పోప్ ఆఫ్ ఇండియన్ జర్నలిజంగా పేరుపొందిన ప్రసిద్ధ పాత్రికేయులు, ఉదారవాద రాజకీయ నాయకులు. అలహాబాదు నుండి వెలువడిన లీడర్ అనే ఆంగ్ల పత్రికకు 1909 నుండి 1934 వరకు మూడు దశాబ్దాలపాటు సంపాదకత్వం వహించారు. ఈయన ఇండియన్ హెరాల్డ్, స్టాండర్డ్ పత్రికలను కూడా వ్యవస్థీకరించారు. 1880 ఏప్రిల్ 10న తెలుగు నూతన సంవత్సరాది నాడు చింతామణి జన్మించారు. విజయనగరం ఆస్థానంలో రాజపురోహితులు. ఆయన తండ్రి చిర్రావూరు రామసోమయాజులు, వేదపండితుడు, విజయనగరం సంస్థానంలో మహారాజా విజయరామ గజపతిరాజుకు రాజగురువు. తాతలు, తండ్రుల లానే చింతామణి కూడా పురోహితులు అవుతారని అందరూ అనుకున్నారు. యజ్ఞేశ్వర చింతామణికి 10 యేటనే వివాహమైనది. చింతామణి అనారోగ్యం వల్ల, మాతృవియోగం వల్ల ఎఫ్.ఏ పరీక్షలో ఉత్తీర్ణుడు కాలేక పోయారు. అయితే, యువరాజా సూచనతో, విజయనగరం మహారాజా కాలేజ్‌లో ఇంగ్లీషు చదువుకోసం వెళ్ళినా, చింతామణి విశాఖలో స్థానిక రాజకీయ వ్యక్తులతో తిరగటం ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల నుండి పట్టాలు పొందలేక పోయాయినా, అసమానమైన ఆంగ్లభాషా పాండిత్యాన్ని సంపాదించారు. చదువుకొనే రోజుల్లోనే పత్రికలకు వ్యాసాలు రాశారు చింతామణి. స్వయంకృషితో పట్టుసాధించి, అనేక సభలలో ఉపన్యాసాలను ఇచ్చేవారు. పత్రికా రచనపై ఆయనకు ఆసక్తి మెండుగా ఉండేది. ప్రారంభ దశలో "తెలుగు హార్స్" అనే పత్రికకు సంపాదకుడిగా ఉన్నారు. ఈయన వ్రాసే వ్యాసాలు వైజాగ్ స్పెక్టేటర్ పత్రికలో అచ్చు అవటం ప్రారంభమైంది. ఆ తర్వాత కొంతకాలానికే 18 యేళ్ల వయసులోనే వైజాగ్ స్పెక్టేటర్ పత్రికకు సంపాదకత్వం వహించే అవకాశం లభించింది. అప్పట్లో 30 రూపాయలు జీతం ఇచ్చారు. ఆ తరువాత చింతామణి ఆ పత్రికను 300 రూపాయలకు కొని, తనతో పాటు వైజాగ్ స్పెక్టేటర్ పత్రికను విజయనగరానికి తీసుకొచ్చారు. తర్వాత ఆ వారపత్రికకు "ఇండియన్ హెరాల్డ్" అని నామకరణం చేశారు. ఆ తర్వాత ఈ విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటూ చింతామణీ "నేను కేవలం సంపాదకుడినేకాదు, ఫోర్మెన్, ప్రూఫ్ రీడర్, విలేఖరి, ఉపసంపాదకుడు, యజమాని అన్నీ నేనే' అని వివరించారు. పత్రిక బాగా ప్రాచుర్యం పొందినా ఆర్థిక ఇబ్బందుల వల్ల రెండు సంవత్సరాలలో దాన్ని మూసివేయవలసి వచ్చింది. ఆ సమయంలోనే చింతామణి భార్య మృతి చెందగా, మద్రాసుకు మకాం మార్చి, కొంతకాలం యునైటెడ్ ఇండియా అనే వారపత్రికలోను, ఆ తర్వాత జి. సుబ్రమణ్యం అయ్యర్ సంపాదకత్వంలో వెలువడుతున్న "మద్రాస్ స్టాండర్డ్" దినపత్రికలో ఒక సంవత్సరం పాటు పనిచేశారు. 1903లో నాగేంద్రనాథ్ గుప్తా ప్రారంభించిన "ఇండియన్ పీపుల్" పత్రికకు సంపాదకత్వం వహించడానికి అలహాబాదు మకాం మార్చారు. 1909 అక్టోబరులో మదన్ మోహన్ మాలవ్యా, తేజ్ బహద్దర్ సప్రూ వంటి మితవాద కాంగ్రెస్ నాయకులు "లీడర్" అనే ఆంగ్ల దినపత్రికను ప్రారంభించారు. "ఇండియన్ పీపుల్" పత్రిక "లీడర్" పత్రికలో కలిసిపోయింది. చింతామణి లీడర్ పత్రిక సంపాదకత్వ బాధ్యతను స్వీకరించారు. చింతామణి నిష్పక్షపాతమైన విమర్శకుడిగా పేరు గడించారు. ఈ పత్రికలోని సంపాదకీయాలు ఇతడికి మంచి పేరు ప్రతిష్ఠలను తెచ్చిపెట్టగా, 1916 వరకు లీడర్ పత్రికా సంపాదకుడిగా ఉన్నారు. 1927నుండి మళ్లీ లీడర్ పత్రికకు సంపాదకునిగా వ్యవహరించారు. పత్రికా రంగంతో పాటు రాజకీయాలపై కూడా ఆసక్తి ఉంది. 20 సంవత్సరాలు కూడా నిండని వయసులో 1900 సంవత్సరం చివరలో లాహోరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యేందుకు ప్రయాణ ఖర్చులకు డబ్బు లేకపోతే అప్పుచేసి వెళ్లారు. ఆ సమావేశాలలో అనేక విషయాలపై ఆయన చేసిన గంభీరమైన ఉపన్యాసాలు. సురేంద్రనాథ్ బెనర్జీ, భూపేంద్రనాథ్ బోస్ వంటి కాంగ్రెస్ నాయకుల ప్రశంసా పాత్రాలు అయినాయి. "హిందూ" పత్రిక ఆ ఉపన్యాసాలను ప్రశంసించింది. 1916లో తిరిగి 1927లోనూ ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనమండలి సభ్యులుగా ఎన్నికైనారు. 1921–23 మధ్య అప్పటి యునైటెడ్ ప్రావిన్సెస్ (నేటి ఉత్తరప్రదేశ్)కు విద్య, పరిశ్రమల శాఖల మంత్రిగా పనిచేశారు. 1930–31లో లండన్‌లో జరిగిన మొదటి రౌండ్ టేబుల్ సమావేశానికి ప్రతినిధిగా హాజరైనారు. కాంగ్రెస్ వాదిగా రాజకీయాలలో పాల్గొని, గాంధీ సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన ఉద్యమాలతో విభేదించి, మితవాదిగా పంథా మార్చుకున్నారు. అయినా గాంధీ, నెహ్రూతో సహా నాటి నేతలంతా చింతామణిని అభిమానించేవారు. బ్రిటీషు ప్రభుత్వం ఆయనకు 1939లో సర్ బిరుదునిచ్చి సత్కరించింది. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు (ఎల్.ఎల్.డి)ప్రదానం చేసింది. అలహాబాద్ విశ్వవిద్యాలయం డి.లిట్. గౌరవ పట్టాను ఇచ్చింది. తెలుగు తేజాన్ని, రాజకీయ పరిజ్ఞానాన్ని భారతదేశ మంతటా చాటిన చింతామణి 1941, జూలై 1 న తన 62వ యేట మరణించారు.

మరణించిన దినాన సైతం ఆయన స్వీయ సంపాదకీయం రాయడం గమనార్హం.

## 44,05104, లక్షల విలువ గల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



తొలిఅడుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 09 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ఆనందపురం గ్రామంలో ఏర్పాటుచేసిన అశ్వాపురం మండలానికి చెందిన 44 మందికి 44,05104, లక్షల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో అశ్వాపురం ఎమ్మార్వో స్వర్ణ గారు, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య గారు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు. .

## మొక్కజొన్న పంట వేసి మోసపోయి, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



తొలి అడుగు, ఏప్రిల్ 9 : మండల పరిధిలో వినోబా నగర్ గ్రామంలో మొక్కజొన్న పంట సాగు చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, మొక్కజొన్న విత్తనాల కంపెనీ యాజమాన్యం ఏజెంట్ల పైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. రైతులతో కలిసి స్థానిక సొసైటీ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో అనేక మంది రైతులు వివిధ కంపెనీలకు చెందిన ఆడ మగ మొక్కజొన్న పంటలను సాగు చేశారని, విత్తనాలు వేసే సమయంలో కంపెనీలు ఏజెంట్లు రైతులకు మాయమాటలు చెప్పి మేమే పంటను కొనుగోలు చేస్తామని హామీలు ఇచ్చి నేడు పంట దిగుబడి సరిగా రాలేదని సాకుతో మొక్కజొన్న పంటను ఇరిపించకుండా కంపెనీలు ఏజెంట్ పట్టించుకోకుండా తిరుగుతున్నారని దీంతో పంటను సాగు చేస్తున్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

భారతి, రక్ష్యం కంపెనీలకు చెందిన విత్తనాలను హిమామ్ నగర్ చెందిన ఒక ఏజెంట్ ద్వారా రైతులు సాగు చేశారని ఆంధ్రా నుంచి వచ్చిన డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలను అంట గట్టి కనిపించకుండా పోయారని, హిమామ్ నగర్ కు చెందిన ఏజెంట్ కూడా పట్టి పట్టనట్లుగా వ్యవరిస్తున్నాడని రైతులు ఎన్నోసార్లు సంప్రదించిన మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి మొండిగా మాట్లాడుతున్నాడని, ఏజెంట్ పైన డీలర్ల పైన ప్రభుత్వం కటిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అదేవిధంగా పంట నష్టపోయిన రైతులను వ్యవసాయ రెవెన్యూ అధికారులు సర్వే చేసి రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం చెల్లించాలని కృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గోపాలరావు బానోత్ ధర్మ రైతులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ ,చమురు ధరలను పెంచి దేశ ప్రజలను వంచించిన ప్రధాని మోడీ.!

**– పేదలపై పన్నులు సంపన్నులకు రాయితీలు**
**నరేంద్ర మోడీ నయా వంచన పాలన**



తొలి అడుగు, ఏప్రిల్ 9 : సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపం థా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్య దర్శి వర్గ నాయకులు వంట గ్యాస్ ,చమురు ధరలను పెంచి దేశ ప్రజలను ప్రధాని మోడీ వంచించారని పేదలపై పన్నులు పెంచుతు సంపన్నులకు రాయితీలు ఇస్తు నరేంద్ర మోడీ నయా వంచన పాలనచేస్తున్నాడని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ నాయకులు జాటోత్ కృష్ణ, తీవ్రంగా విమర్శించారు. బుధవారం నాడు కేంద్రం ప్రభుత్వం పెంచిన చమురు ధరలు,వంట గ్యాస్ ధరలకు నిరసనగా రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ నాయకులు జాటోతు కృష్ణ మాట్లాడుతు: ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్లుగా సంపన్నులైనా కార్పొరేట్ల కుమ్ముగాస్తు దేశ ప్రజలు ముఖ్యంగా పేదలపై ధరలు, పన్నులు పెంచి వాళ్ల వెన్ను



వీరుస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురు–కుడాయి రేట్లు తగ్గిన ఇక్కడ పెట్టుబడిదారుల కు వత్తాసు పలుకుతూ పెట్రోల్ వంట గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. మతం మత్తులో దేశ ప్రజలను ముంచి తుగ్లక్ ను మించిన మతి లేని పరిపాలన చేస్తున్నాడు అన్నారు. ప్రజల మస్థికాన్ని పక్కదోవపట్టిస్తు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు. ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను పట్టించుకోకుండా, పరిష్కరించకుండ "మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు" ఇట్లా ప్రజలను మరింత భారం వేయడం శోచనీయం అన్నారు. కేంద్రం పేదల పొట్టకొట్టడం తప్ప పేదలను ఆదుకున్నది లేదు అన్నారు. కోటీశ్వరులకు మేలు చేసేందుకే చమురు – వంట గ్యాస్ లను పెంచి తమ నైజం చాటుకున్నారు అన్నారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ పెంచిన ధరలను తాగించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో, సీపీఐ(ఎం ఎల్)మాస్ లైన్ జూలూరుపాడు మండల కార్యదర్శి బానోతు ధర్మ. జిల్లా నాయకులు. గోపాల్ రావు. మండలనాయకులు రాయల సిద్దు తోటకూరి నరసింహారావు లింగాల వీరభద్రం ఇరప.రాజు కల్తి నాగేశ్వరావు పైద ధనమ్మ ఇరప పుష్ప అనసూరీయ కల్తి శేఖర్ రమాదేవి సాగర్ సాయి రంజిత్ కుమార్రాజేష.నరేష్ భూక్య రాంబాబు రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి-అని

**– ధరావత్ మహేందర్-సిపిఎం శాఖ కార్యదర్శి.**





తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 09 : పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు గృహ వనరులకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ ధరను కేంద్ర ప్రభుత్వం 50 రూపాయలు చొప్పున పెంచింది దీనికి నిరసనగా జనగామ పట్టణ కేంద్రంలోని బాణాపురం ఐదవ వార్డులో ఈ సందర్భంగా ధరావత మహేందర్ సిపిఎం శాఖ కార్యదర్శి మాట్లాడుతూ గ్యాస్ ధర పెంచడం వలన నిత్యవసర సరుకుల ధరలు అన్ని పెరుగుతాయి దీనివల్ల సాధారణ ప్రజలపై భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈరోజు సామాన్య పేద మధ్యతరగతి వారు గ్యాస్ ధర చూస్తే కట్టెలపోయే మేలు అనేటువంటి పద్ధతిలో ఈరోజు కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది అని అన్నారు

గ్యాస్ ద్వారా ప్రజల వల్ల పెట్రోల్ డీజిల్ పై ఎక్సైజ్ సుఖాన్ని ఎలివేటర్కు రెండు రూపాయలు చొప్పున పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పింది విఖ్యాదారులు దీనివల్ల చాలా ప్రజలపై నిత్యావసరులపై ఎక్కువ భారం పడుతుంది కాబట్టి పెంచిన గ్యాస్ ధర పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని అన్నారు లేకపోతే కేంద్ర ప్రభుత్వాన్నికి తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి భూనాద్రి వెంకటేష్ నాయకులు రజియా బేగం మాచర్ల కుమారి అర్చన ఇంజ అన్నపూర్ణ గుగ్గిళ్ళ పద్మ ఆంజనేయులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లా కేంద్రంలోని నారాయణ హై స్కూల్ లో పాఠశాల ప్రిన్సిపల్ ఫర్వానా మేడం ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.





తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 09 : జనగామ జిల్లా కేంద్రంలోని నారాయణ హై స్కూల్ లో పాఠశాల ప్రిన్సిపల్ ఫర్వానా మేడం ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ మండల విద్యాధికారి శంకర్ రెడ్డి డీజీఎం రిజ్వాన ఈ ఛామ్స్ ఆర్ %ఓ% డి స్వాతి లక్ష్మి ఆర్ ఐ శ్రీనివాసచారి ఈ ఛామ్స్ కో ఆర్డినేటర్ శ్యామల హై స్కూల్ కోఆర్డినేటర్ సాయి కృష్ణ అకాడమిక్ డీన్ విక్రమ్ ఈ కిడ్స్ కోఆర్డినేటర్ శిరీష ఈ ఛామ్స్ వైస్ ప్రిన్సిపల్ సుష్మ ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ శ్రీలేఖ ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డీజీఎం రిజ్వాన మాట్లాడుతూ ఈ గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పిల్లలకు ఇదొక మరపురాని సన్నివేశంగాను, వారి విద్యా వాహిని లో మైలురాయిగా ఉండగలదని చక్కగా ఉద్భోదించారు.


# ఏప్రిల్ 17న చలో ఇల్లందు సభను జయప్రదం చేయండి

**– తుడుందెబ్బ ఆధ్వర్యంలో ప్రచారం**
**– వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది**



తొలిఅడుగు, గుండాల ఏప్రిల్ 9 : గుండాల మండలం లోని శెట్టిపల్లి, శంభుని, గురకలమడుగు, నల్ల జలక, పెద్దచేలక, లింగాపురం గ్రామాలలో ఎస్టీ వర్గీకరణ కోరుతూ ఆదివాసి గూడాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. పోస్టార్ ఆవిష్కరణ చేయడం జరిగింది, అనంతరం జిల్లా నాయకులు కల్తి మల్లయ్య గుండాల మండలం ఉపాధ్యక్షులు ఇరప రాజేంద్ర ప్రసాద్ నాయకులు ఏర్ప కృష్ణ మాట్లాడుతూ మా ఊళ్ళో మా రాజ్యం నినాదంకై బిర్సా ముండా కొమరం భీమ్ రాంజీ గుండు వారసత్వాన్ని పునికి పుచ్చుకొని నేడు ఆదివాసి స్వయంపాలనకై స్వయం ఉపాధికై ఉద్యమిస్తున్న తుడుం దెబ్బ అనుసరిస్తున్న విధి విధానాలు నేడు ఆదివాసి గూడాలలో మారుమూల ఏజెన్సీలలో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి, ఈ తరుణంలో ఎస్టీ వర్గీకరణ కావాలని ఆదివాసి హక్కులను రక్షించుకోవాలని స్వయం పతిపత్తిని స్వయం ఉపాధిని ఆదివాసీలకే కేటాయించాలని ఎస్టీ రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగ అవకాశాలు మరియు ఏజెన్సీ హక్కులు ఆదివాసీలకే మాత్రమే కేటాయించాలని డిమాండ్ చేస్తూ కరపత్రాలు తో ప్రచారం నిర్వహించడం జరిగింది అదేవిధంగా ఆదివాసులపై జరుగుతున్న అన్యాయాలను ఎండగడుతూ నిరంతరం ఆదివాసీలకై తుడుందెబ్బ పోరాడుతుందని ఏప్రిల్ 17న ఇల్లెందులో జరిగే సభకు ఏజెన్సీ గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని, ఈ సభను జయప్రదం చేయాలని కోరుతూ గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పటేలు దొరలు ఆదివాసి మహిళలు ఆదివాసి యువకులు పాల్గొన్నారు.

# సన్‌స్క్రీన్ అధికంగా వాడితే క్యాన్సర్ వస్తుందా?



తొలిఅడుగు, : చర్మ సంరక్షణలో సన్‌స్క్రీన్ ఒక ముఖ్యమైన భాగం. ఇది సూర్యుని హానికరమైన ఖఎ కిరణాల నుంచి మన చర్మాన్ని రక్షిస్తుంది. కాబట్టి మహిలలే కాదు, పురుషులు కూడా రోజూ సన్‌స్క్రీన్ అప్లై చేసుకోవచ్చు. వేసవిలో ఎండల తీవ్రమైన వేడి నుండి చర్మాన్ని రక్షించుకోవడానికి ప్రతి 4–5 గంటలకు ఒకసారి ముఖం, మెడ, చేతులు, కాళ్ళకు 50 ూాఖీ ఉన్న సన్‌స్క్రీన్ లోషన్లను పూయడం చాలా ముఖ్యం. ఇది సూర్యుని హానికరమైన కిరణాల నుంచి చర్మాన్ని రక్షించడమే కాకుండా, చర్మ తేమను కాపాడుతుంది. అలాగే అకాల వృద్ధాప్యాన్ని నివారిస్తుంది. నిపుణులు కూడా సన్‌స్క్రీన్ వాడటం తప్పనిసరనే చెబుతున్నారు. అయినప్పటికీ కొంతమంది సన్‌స్క్రీన్ ఎక్కువగా అప్లై చేయడం వల్ల చర్మ క్యాన్సర్ వస్తుందని అంటున్నారు. సన్‌స్క్రీన్ వల్ల చర్మ క్యాన్సర్ వస్తుందని చాలా మంది నమ్ముతారు. కానీ సన్‌స్క్రీన్ వాడకానికి, చర్మ క్యాన్సర్‌కు ఎటువంటి సంబంధం లేదని నిపుణులు అన్నారు. నిజానికి, సన్‌స్క్రీన్ చర్మానికి రక్షణ కవచంగా పనిచేస్తుంది. ఇది అనేక రకాల చర్మ క్యాన్సర్‌కు కారణమయ్యే హానికరమైన ఖఎ కిరణాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. కాబట్టి, సన్‌స్క్రీన్ వాడటం చాలా అవసరం. కొంత మంది నల్లగా ఉండేవారు సన్‌స్క్రీన్ వేసుకోవాల్సిన అవసరం లేదని అనుకుంటారు. కానీ చర్మం రంగుతో సంబంధం లేకుండా సన్‌స్క్రీన్ వినియోగించాలి. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా, సురక్షితంగా ఉంచడంలో సహాయపడుతుంది. హైపర్‌పిగ్మెంటేషన్, సన్‌బర్న్, చర్మ క్యాన్సర్‌ను నివారిస్తుంది. వర్షాకాలం, మేఘావృతమైన వాతావరణంలో సూర్య కిరణాలు శరీరంపై ఎక్కువగా పడవు. కాబట్టి సన్‌స్క్రీన్ రాసుకోవాల్సిన అవసరం లేదని చాలా మంది అనుకుంటారు. అయితే, ఈ రోజుల్లో కూడా హానికరమైన ఖఎ కిరణాలు మేఘాల గుండా చొచ్చుకుపోయి చర్మాన్ని దెబ్బతీస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి మేఘావృతమైన రోజులలో కూడా సన్‌స్క్రీన్ తప్పనిసరి. నేటి కాలంలో చాలా ఫౌండేషన్లు, లేతరంగు గల మాయిశ్చరైజర్లు ూాఖీ తో వస్తున్నాయి. అందువల్ల చాలా మంది మేకప్ వేసుకునేటప్పుడు సన్‌స్క్రీన్ అప్లై చేయాల్సిన అవసరం లేదని అనుకుంటారు. కానీ ఇది చర్మాన్ని రక్షించదు. చర్మ సంరక్షణకు సరైన సన్‌స్క్రీన్ అప్లై చేయడం చాలా అవసరం. సన్‌స్క్రీన్ మన శరీరం సూర్య కిరణాల నుండి విటమిన్ డి ని గ్రహించకుండా నిరోధిస్తుందనే అపోహ చాలా మందిలో ఉంటుంది. కానీ సన్‌స్క్రీన్ వాడినప్పటికీ తగినంత మొత్తంలో విటమిన్ డిని సూర్యుని నుంచి గ్రహించగలవు. తక్కువ మొత్తంలో సూర్యకాంతికి గురికావడం ద్వారా శరీరంలో విటమిన్ డి ఉత్పత్తి అవుతుంది. ఆహారం లేదా ఇతర సప్లిమెంట్ల ద్వారా కూడా విటమిన్ డి పొందవచ్చని నిపుణులు అంటున్నారు.

# శరీరంలో లవ్ హార్మోన్ పెరగాలంటే ఇలా చేయండి..!



తొలిఅడుగు, శరీరంలో ప్రేమ, అనుబంధం వంటి భావాలను పెంపొందించే ముఖ్యమైన హార్మోన్ ఆక్సిటోసిన్. ఇది మన బంధాలను బలపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ హార్మోన్‌ను సహజంగా ఎలా పెంచుకోవచ్చో తెలుసుకోండి. సులభమైన అలవాట్లతో మనం ప్రేమను, ఆనందాన్ని, శాంతిని ఎక్కువగా పొందగలుగుతాము. మన శరీరంలో పలు రకాల హార్మోన్లు పనిచేస్తూ మన భావోద్వేగాలను ప్రభావితం చేస్తుంటాయి. అందులో ముఖ్యమైనది ఆక్సిటోసిన్. దీనిని లవ్ హార్మోన్, బాండింగ్ హార్మోన్ అని కూడా పిలుస్తారు. ఇది మనుషుల మధ్య ప్రేమ, విశ్వాసం, అనుబంధాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆక్సిటోసిన్ లెవెల్స్ పెరిగితే మానసిక ప్రశాంతత, సంతోషకరమైన అనుభూతి కూడా కలుగుతుంది. రోజూ కొద్దిసేపు అయినా వ్యాయామం చేయడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉండటంతో పాటు హార్మోన్ల స్థాయిలు సర్దుబాటు అవుతాయి. ముఖ్యంగా యోగా, వాక్, లైట్ జిమ్ వర్కౌట్లు వంటివి ఒత్తిడిని తగ్గిస్తాయి. ఇది ఆక్సిటోసిన్ హార్మోన్ స్థాయిని పెంచుతుంది. పాటలకి కాలు కదిలితే సరిపోతుంది. డ్యాన్స్ వల్ల శరీరంలో ఆక్సిటోసిన్‌తో పాటు డోపమైన్, ఎండార్ఫిన్స్ వంటి హార్మోన్లు విడుదలవుతాయి. ఇవి మనలో ఉల్లాసాన్ని, ప్రేమను, శక్తిని పెంచుతాయి. మనకు ఇష్టమైన వాళ్లతో సమయాన్ని గడిపితే మనసు ప్రశాంతంగా మారుతుంది. దీని ప్రభావంతో శరీరంలో ప్రేమ హార్మోన్ అయిన ఆక్సిటోసిన్ విరబూస్తుంది. ఇది సంబంధాలను మరింత బలంగా తయారు చేస్తుంది. ఎప్పుడూ మనకు దక్కిన మంచి విషయాలపై కృతజ్ఞతతో ఉండటం వల్ల హృదయం ఆనందంతో నిండిపోతుంది. ఈ సానుకూల భావం శరీరంలో ఆక్సిటోసిన్ విడుదలకు దోహదం చేస్తుంది. కృతజ్ఞతతో ఉండడం వల్ల మానసిక ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. ఇష్టమైనవాళ్లతో కలిసి నవ్వుతూ గడిపిన ప్రతీ క్షణం మనలోని ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. అలాంటి సాన్నిహిత్యంతో శరీరంలో ఆక్సిటోసిన్ హార్మోన్ స్వాభావికంగా విడుదలవుతుంది. నవ్వు ఒక చిన్న చర్యగా కనిపించినా జీవితం మీద గొప్ప ప్రభావం చూపగలదు. నిత్యం కొద్ది నిమిషాలైనా ధ్యానం చేయడం వల్ల మనస్సు శాంతిస్తుంటుంది. అంతే కాకుండా ఇది శరీరంలోని ఆక్సిటోసిన్ స్థాయిని పెంచుతుంది. రోజూ ఉదయం లేదా సాయంత్రం ధ్యానం చేసేందుకు కొంత సమయం కేటాయించండి. మనసు ప్రశాంతంగా ఉండేందుకు సంగీతం ఓ అద్భుతమైన మార్గం. మెలోడీ పాటలు వినడం వల్ల ఆక్సిటోసిన్ విడుదలవుతుంది. దీనివల్ల మనసు హాయిగా మారుతుంది ఒత్తిడి కూడా తగ్గుతుంది. వెనిలా, లావెండర్ వంటి సహజ సువాసనల వల్ల మానసిక ప్రశాంతత కలుగుతుంది. ఇవి శరీరంలో ఆక్సిటోసిన్ విడుదలను ప్రేరేపిస్తాయి. ఈ సుగంధాలను రోజూ ఇన్‌హేల్ చేయడం వల్ల మెదడు హాయిగా మారుతుంది. శారీరక స్పర్శ, ప్రత్యేకంగా హగ్ చేసుకోవడం వల్ల ఆక్సిటోసిన్ విడుదల అవుతుంది. ఇది ప్రేమ భావనను పెంపొందిస్తుంది. మనిషి శరీరానికి హగ్ కూడా ఓ ధైర్యంగా, బలంగా ఉండే అస్త్రంగా మారుతుంది. శరీరంలో లవ్ హార్మోన్‌గా పిలువబడే ఆక్సిటోసిన్ స్థాయి పెరగడం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, బంధాల మధ్య గాఢత పెరుగుతుంది. పై సూచనలను నిత్యజీవితంలో అనుసరిస్తే మీరు ఆనందంగా, సంతోషంగా జీవించగలుగుతారు. ప్రేమని పొందాలంటే మొదటగా ప్రేమను పంచాలి.. అప్పుడు ఆ హార్మోన్ సహజంగానే పెరుగుతుంది.

# విల్లు వంటి ఒంపు సొంపులతో వలపు బాణాలు సంధిస్తున్న మాళవిక..



తొలిఅడుగు, సౌత్ హీరోయినే అయినా.. గ్లామర్ విషయంలో నార్త్ బ్యూటీస్‌కు కూడా పోటి ఇచ్చే అందాల భామ మాళవిక మోహనన్. కెరీర్‌లో బిగ్ సక్సెస్‌లు లేకపోయినా.. ఫిలిం సర్కిల్స్‌లో ఈ బ్యూటీ పేరు గట్టిగానే వినిపిస్తుంటుంది. తాజాగా సోషల్ మీడియా వేదిక ఈ కోమలి షేర్ చేసిన ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి. మీరు కూడా ఈ ఫోటోలపై ఓ లుక్కేయండి. ఆగస్టు 1993న కేరళ రాష్ట్రంలోని కన్నూర్ జిల్లాలోని పయ్యనూర్ లో జన్మించింది వయ్యారి భామ మాళవిక మోహనాన్. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.యు.మోహనన్ కూతురు ఈ బ్యూటీ. మహారాష్ట్ర రాజధాని ముంబైలో పెరిగింది ఈ ముద్దుగుమ్మ. తన తండ్రిలనే సినిమాటోగ్రాఫర్‌గా లేదా దర్శకురాలిగా అవ్వాలన్న ఆశతో ముంబైలోని విల్సన్ కాలేజీలో మాస్ మీడియాలో డిగ్రీ పూర్తి చేసింది. ప్రముఖ మలయాళ నటుడు మమ్ముట్టి నటించిన ఫెయిర్‌నెస్ క్రీమ్ కోసం కమర్షియల్ షూట్‌కి ఆమె తన తండ్రితో కలిసి వెళ్లింది. మాళవికకు నటనపై ఉన్న ఆసక్తి గురించి నటుడు ఆరా తీసి మలయాళ చిత్రంలో తన కుమారుడు దుల్కర్ సల్మాన్ సరసన నటించే అవకాశం కల్పించారు. తన నిర్ణయం కోసం కొంత సమయం తీసుకుని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆలా పట్టం పోల్ అనే మలయాళీ చిత్రంతో కథానాయకిగా తొలిసారి నటించింది. 2016లో నాను మట్టు వరలక్ష్మి అనే చిత్రంతో కన్నడలో పరిచయం అయింది. 2019లో పేట చిత్రంతో తమిళ అరంగేట్రం చేసింది. ప్రస్తుతం ప్రభాస్ ప్రధాన పాత్రలో మారుతి దర్శకత్వంలో రాజాసాబ్?లో హీరోయిన్?గా తొలిసారి డైరెక్ట్ తెలుగు మూవీ చేస్తుంది.






# అదరగొట్టిన 'లెనిన్' గ్లింప్స్

తొలిఅడుగు, ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెం ట్స్ యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేనితో భారీ సినిమాను నిర్మిస్తున్నాయి. 'అఖిల్ 6'ని అక్కినేని నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అక్కినేని అఖిల్ పుట్టినరోజును పురస్కరించుకుని అఖిల్ 6వ చిత్రానికి లెనిన్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ప్రకటించారు. మురళీ కిశోర్ అబ్బూరు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. వినరో భాగ్యము విష్ణు కథ చిత్రంతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు మురళీకిశోర్ అబ్బూరు. ఇంటెన్స్, యాక్షన్ ప్యాక్డ్ ఎక్స్‌పీరియన్స్ తో రాయలసీమ నేపథ్యంలో రోమాలు నిక్కబొడుచుకునేలా సాగింది లెనిన్ గ్లింప్స్. టైటిల్ గ్లింప్స్ పవర్‌ఫుల్ విజువల్స్‌తో ప్రారంభమైంది. ఆధ్యాత్మిక అంశాలను చొప్పిస్తూ ఆద్యంతం ఆకట్టుకునే ప్రయత్నం చేశారు మేకర్స్. అఖిల్ అక్కినేని%ొ% స్టన్నింగ్ లెనిన్ పాత్రకు అద్భుతంగా సరిపోయారు. ఆయన దట్టమైన మీసం, పొడవాటి జుట్టు మ్యాచో అవతార్‌కు పక్కాగా సూట్ అయ్యాయి. అఖిల్ సరసన శ్రీలీల నటిస్తున్న విషయం గ్లింప్స్‌లో తెలియజేశారు. టైటిల్ గ్లింప్స్‌లో మాసివ్ యాక్షన్ మొమెంట్స్, పంచ్ మాత్రమే కాదు పవర్‌ఫుల్ డైలాగ్ కూడా ఆడియన్స్‌ని కట్టిపడేసింది. 'పుట్టేటప్పుడు ఊపిరి ఉంటుంది రా, పేరు ఉండదు. పోయేటప్పుడు ఊపిరి ఉండదు, పేరు మాత్రమే ఉంటుంది' అని రాయలసీమ యాసలో అఖిల్ చెప్పిన డైలాగ్ సింపుల్‌గా అదుర్స్ అంతే. ఒళ్లు గగుర్పొడిచేలా సాగింది లెనిన్ టైటిల్ గ్లింప్స్.

# నాగ సాధువుగా తమన్నా అద్భుతమైన నటన

తొలిఅడుగు, తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నేచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. సంపత్ నంది కథ, స్క్రీన్‌ప్లే, డైలా గ్ రైటర్ గా మల్టిపుల్ రోల్స్‌లో వర్క్ చేశారు. అలాగే డైరెక్షన్ సూపర్ విజన్‌ని అందిస్తున్నారు. అశోక్ తేజ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్ బ్యానర్స్ పై డి.మధు నిర్మిస్తున్నారు. ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. నాగ సా ధువుగా తమన్నా భాటియా అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది.

ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరోయిన్ తమన్నా మాట్లాడుతూ " సంపత్ నంది ఈ సినిమాలో నా పాత్రని రాసిన విధానం చాలా అద్భుతంగా ఉంటుంది. వశిష్ట సింహ తన అద్భుతమైన నటనతో సినిమాను మరో స్థాయికి తీసుకువెళ్లాడు. ఈ సినిమాలో నేను చేసిన శివశక్తి పాత్రకు ఎలాంటి రిఫరెన్స్ లేదు. ఈ సినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది"అని అన్నారు. మూవీ క్రియేటర్ సంపత్ నంది మాట్లాడుతూ "రచ్చ సినిమా నుంచి తమన్నాతో జర్నీ ఉంది. తను అద్భుతమైన నటి. ఈ సినిమాలో శివశక్తి పాత్రని మరో స్థాయిలో చే శారు. సినిమా కోసం చాలా కష్టపడ్డారు"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత డి.మధు, వశిష్ట సింహ, ఆదిత్య భాటియా పాల్గొన్నారు.



# సమరోత్సాహంతో గుజరాత్

తొలిఅడుగు, : వరుస విజయాలతో జోరుమీదున్న గుజరాత్ టైటాన్స్ బుధవారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగే పోరుకు సమరోత్సాహంతో సిద్ధమైంది. ఇప్పటికే మూడు విజయాలు సాధించి జోరుమీదున్న ఈసారి అదే సంప్రదాయా న్ని కొనసాగించాలనే పట్టుదలతో ఉంది. ఇక కిందటి మ్యాచ్‌లో పటిష్టమైన పంజాబ్‌పై ఘన విజయం సాధించిన రాజస్థాన్ కూడా ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. సంజు శాంసన్ మళ్లీ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టడంతో రాజస్థాన్ బలోపేతంగా తయారైంది. రియాన్ పరాగ్ పేలవమైన కెప్టెన్సీ వల్ల ఆరంభ మ్యాచుల్లో రాజస్థాన్ వరుస ఓటములు చవిచూసింది. కానీ సంజు శాంసన్ సారథ్య బాధ్యత లు స్వీకరించడంతో జట్టు ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది. పంజాబ్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజు శాంసన్ తన మార్క్ కెప్టెన్సీతో ఆకట్టుకున్నాడు. జట్టుకు అద్భుత విజయం సాధించి పెట్టాడు. ఈసారి కూడా జట్టు అతనిపై భారీ ఆశ లు పెట్టుకుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో రాజస్థాన్ సమతూకంగా కనిపిస్తోంది. యశస్వి జైస్వాల్, శాంసన్, రియాన్ పరాగ్, హెట్‌మెయిర్, ధ్రువ్ జురెల్, జోఫ్రా ఆర్చర్, హసరంగ వంటి మ్యాచ్ విన్నర్లు జట్టులో ఉన్నారు. దీం తో ఈ మ్యాచ్‌లో రాజస్థాన్‌కు కూడా గెలుపు అవకాశాలు మెరుగ్గానే కనిపిస్తున్నాయి. మరోవైపు గుజరాత్ ఈ మ్యాచ్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. జోస్ బట్లర్, సాయి సుదర్శన్, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాంత్ శర్మ, తెవాటియా, వాషింగ్టన్ సుందర్‌లతో గుజరాత్ బలోపేతంగా ఉంది. వరుస విజయాలు సాధిస్తుండడంతో జట్టు ఆత్మవిశ్వా సం రెట్టింపు అయ్యింది. ఈ మ్యాచ్‌లోనూ విజయం సాధించాలనే పట్టుదలతో బరిలో దిగుతోంది.





# తేలిపోయిన సన్‌రైజర్స్..

తొలిఅడుగు, : కిందటి ఐ పిఎల్ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అ సాధారణ ఆటతో చెలరేగి పోయిన సంగతి తెలిసిం దే. బ్యాటింగ్, బౌలింగ్ విభాగంలో హైదరాబాద్ అద్భుత ప్రతిభను కనబరిచింది. బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ తదితరులు ఆకాశ మే హద్దుగా చెలరేగి పోయారు. 2024లో సన్‌రైజర్స్ బ్యాటింగ్‌లో ఎన్నో రికార్డులను తిరగరాసింది. కానీ ఈ సీజన్‌లో సీన్ పూ ర్తిగా మారిపోయింది. బ్యాటింగ్‌లో సన్‌రైజర్స్ పూర్తిగా తేలిపోతోంది. రాజస్థాన్‌తో జరిగిన మొదటి మ్యాచ్‌లో తప్పిస్తే హైదరాబాద్ బ్యాటర్లు ఏ మ్యాచ్‌లోనూ సత్తా చాటలేక పోయారు. తొలి మ్యాచ్‌లో సెంచరీతో అలరించిన ఇషాన్ కిషన్ ఆ తర్వాతి మ్యాచుల్లో పూర్తిగా నిరాశ పరిచాడు. వరుసగా మూడు మ్యాచుల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితయ్యాడు. అభిషేక్ శర్మ కూడా చెత్త బ్యాటింగ్‌తో సతమతమవుతున్నాడు. హెడ్ కూడా ఫామ్ కోసం తంటాలు పడుతున్నాడు. హెన్రిచ్ క్లాసెన్ ఒక్కడే కాస్త మెరుగైన ఆటను కనబరుస్తున్నాడు. ఇక ఈ సీజన్‌లో ఇప్పటికే ఐదు మ్యాచ్‌లు ఆడిన హైదరాబాద్ కేవలం ఒకే ఒక మ్యాచ్‌లో విజయం సాధించింది. దీంతో సన్‌రైజర్స్ ప్లేఆఫ్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. ఇకపై జరిగే మ్యాచుల్లోనైనా హైదరాబాద్ బ్యాటర్లు రాణిస్తారా లేదా వేచి చూడాల్సిందే.



# లక్నోదే గెలుపు

## ఛేదనలో పోరాడి ఓడిన కోల్‌కతా

తొలిఅడుగు, : ఈడెన్ గార్డెన్స్‌లో చివరి బంతి వరకు ఉత్కంఠ భరితంగా జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ విజయం సాధించింది. కోల్‌కతా నైట్‌రైడర్స్ 239పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో నిర్ణీత ఓవర్లు పూర్తయ్యే సరికి 234పరుగులు చేసి విజయానికి నాలుగు అడుగుల దూరంలో ఆగిపోయింది. కోల్‌కతా ఓపెనర్లు డికాక్ 15(9), సునీల్ నరైన్ 30 (13) ధాటిగా ఆరంభించినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ రహానె 61 (35 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లు), వెంకటేశ్ అయ్యర్ 45 (29 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) అద్భుతంగా ఆడారు. ఫోర్లు, సిక్స్‌లు కొడుతూ, వికెట్ల మధ్య పరుగులు తీస్తూ మ్యాచ్‌ను నెమ్మదిగా కోల్‌కతా వైపు తిప్పారు. ఒకానొక దశలో కోల్‌కతా విజయావకాశాలు మెరుగ్గా కనిపించాయి. అయితే, శార్దూల్ ఠాకూర్ వేసిన 13 ఓవర్ మొత్తం మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసింది. మొదటి ఐదు బంతులు ఐదు వైడ్‌లు వేసి చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్న శార్దూల్ చివరి బంతికి రహానె వికెట్ తీయడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. ఆ తర్వాత రమణదీప్ సింగ్(1), రఘువంశీ(5), రస్సెల్(7) తక్కువ పరుగులకే పెవిలియన్‌కు చేరారు. రింకూ సింగ్ 38 (15 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు), హర్షిత్ రాణా 10 (9 బంతుల్లో 2 ఫోర్లు) చివరిలో మెరుపులు మెరిపించిన ఫలితం లేకుండా పోయింది. లక్నో బౌలర్లలో ఆకాశ్‌దీప్, శార్దూల్ ఠాకూర్ చెరో రెండు వికెట్లు తీయగా, అవేశ్‌ఖాన్, దిగ్వేష్ సింగ్, రవి బిష్ణోరు తలో వికెట్ తీశారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. ఓపెనర్ మిచెల్ మార్ష్ (81బీ 48 బంతుల్లో 6 ఫోర్లు, 5 సిక్స్‌లు) ఈ సీజన్‌లో నాలుగో అర్ధ శతకం నమోదు చేశాడు. ఇక నికోలస్ పూరన్ (87నాటౌట్‌బీ 36 బంతుల్లో 7 ఫోర్లు, 8 సిక్స్‌లు) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. మార్‌క్రమ్ (47బీ 28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడాడు. హర్షిత్ బౌలింగ్‌లో పూరన్ వరుసగా రెండు సిక్సర్లు కొట్టి 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రస్సెల్ వేసిన 18 ఓవర్‌లో పూరన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఈ ఓవర్‌లో అతను వరుసగా 4, 0, 4, 6, 4, 6 బాదేశాడు. చివరి రెండు ఓవర్లలో 21 పరుగులు వచ్చాయి. కోల్‌కతా బౌలర్లలో హర్షిత్ రాణాకు రెండు, ఆండ్రీ రస్సెల్ ఒక వికెట్ పడగొట్టారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ నికోలస్ పూరన్‌కు దక్కింది.



# ప్రియాన్ష్ సూపర్ సెంచరీ.. చెన్నైపై పంజాబ్ గెలుపు

తొలిఅడుగు, : ఐపిఎల్ సీజన్-18లో తొలి శతకం నమోదైంది. పంజాబ్ కింగ్స్ యువ ఆటగాడు ప్రియాన్ష్ ఆర్య సూపర్ సెంచరీతో చెలరేగాడు. కేవలం 39బంతుల్లో 7ఫోర్లు, 9సిక్సర్ల సాయంతో సెంచరీ కొట్టాడు. చివర్లో శశాంక్(52నాటౌట్), జాన్సెన్(34నాటౌట్) కూడా రాణించడంతో పంజాబ్ జట్టు 219పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం చెన్నై జట్టు నిర్ణీత ఓవర్లు పూర్తయ్యేసరికి 5వికెట్లు కోల్పోయి 201పరుగులు చేసి ఓటమిపాలైంది. చెన్నై జట్టులో కాన్వే(69), దూబే(42), రచిన్ రవీంద్ర(36) బ్యాటింగ్‌లో రాణించారు. దీంతో చెన్నై జట్టు వరుసగా నాల్గో ఓటమిని చవిచూడగా.. పంజాబ్ 18పరుగుల తేడాతో చెన్నైపై గెలిచి నాల్గో స్థానానికి ఎగబాకింది. తొలి ఐపీఎల్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లలోఉన్నాయి. ఐపీఎల్‌లో ఆర్యది 4వ ఫాస్టెస్ట్ సెంచరీతోపాటు అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేయకుండానే సెంచరీ కొట్టిన ఆటగాళ్ల జాబితాలోనూ చోటు దక్కించుకున్నాడు. ప్రియాన్ష్ ఔటయ్యాక పంజాబ్ కింగ్స్ వరుస క్రమంలో వికెట్లు కోల్పోయింది. నేహల్ వధేరా(9), మాక్స్‌వెల్(0)ను అశ్విన్ పెవిలియన్‌కు పంపాడు. ఫామ్‌లో ఉన్న పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ రెండో వికెట్‌గా పెవిలియన్‌కు చేరాడు. 9 పరుగులు చేసిన శ్రేయస్ అయ్యర్.. ఖాలీల్ అహ్మద్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డయ్యాడు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్ తొలి వికెట్ కోల్పోయింది. ముఖేష్ చౌదరి బౌలింగ్‌లో ప్రభుసిమ్రాన్ ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. ముల్లాన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడతున్నాయి.